క్లుప్తంగా

మెట్ట ప్రాంత రైతులకు సాగునీరందించాలి

ఇల్లంతకుంట: మెట్ట ప్రాంతమైన మండల రైతులకు రంగనాయక సాగర్ ప్రాజెక్టు నుంచి కాలువ ద్వారా సాగునీరు అందించే బాధ్యత ప్రభుత్వానిదేనని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని పెద్ద లింగాపూర్‌లో చేస్తున్న రిలే నిరాహార దీక్షలో బుధవారం పాల్గొని ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రంగనాయక సాగర్ ప్రాజెక్టు ఎల్ ఎం6 అసంపూర్తి కాలువ పనులు పూర్తి చేయాలన్నారు. ఇక్కడ సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, మంద సుదర్శన్, గన్నారం రైతులు తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయండి



మాట్లాడుతున్న యెల్ల పోశెట్టి

వేములవాడఅర్బన్: పట్టణంలోని తెలంగాణ ఉద్యమకారుల కార్యాలయంలో బుధవారం కళాకారుల రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 23న హైదరాబాద్ నుంచి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైతన్యయాత్ర తిప్పాపూర్ బస్టాండ్ వరకు చేరుకుంటుందని, కళాకారులంతా హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బొజ్జ కనుకయ్య, బొడ్డు రాములు, దేవయ్య, లక్ష్మీనారయణ, శంకరయ్య, చంద్రయ్య, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

ఎల్లారెడ్డిపేట: ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించడంపై సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి మండలకేంద్రంలోని పాత బస్టాండ్‌లో క్షీరాభిషేకం చేశారు. ఏఎంసీ చైర్మన్ సాబేరా బేగం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు రాంరెడ్డి, పందిర్ల శ్రీనివాస్‌గౌడ్, బుచ్చాగౌడ్, గౌస్, రాజేందర్, రాములు, బాబు, అంతర్పుల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: మండలకేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు బుధవారం క్షీరాభిషేకం చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి మాట్లాడారు. వర్గీకరణ కోసం మాదిగలు, ఉపకులాలు చేస్తున్న ఉద్యమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి, అంసెబ్లీలో వర్గీకరణకు బిల్లు తీసుకువచ్చిందన్నారు. పెద్దిగారి శ్రీనివాస్, గజ్జెల రాజు, కిషన్, ప్రశాంత్, బుచ్చయ్య, బిక్షపతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ బిల్లు చారిత్రాత్మకం



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కాంగ్రెస్ నాయకులు

తంగళ్లపల్లి: ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించడం, బీసీ కులగణన చేపట్టి 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం చారిత్రాత్మకమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఏఎంసీ డైరెక్టర్ ఆరెపల్లి బాలు, ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, డైరెక్టర్లు, పొన్నాల పరశురాం, శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కటకం రాజశేఖర్, గుగ్గిళ్ల శ్రీకాంత్, పెద్దూరి తిరుపతి, కోల శంకర్, ఎడ్ల తిరుపతి, ప్రతాపరెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్, గణేష్, పరశురాములు, భరత్, ప్రశాంత్, రాజిరెడ్డి, బాబు రెడ్డి, మనోజ్, ఆనంద్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం అగ్రహారంలోని శ్రీ రాజరాజేశ్వరస్వామి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి సృజన టెక్ ఫెస్ట్ కార్యక్రమానికి హాజరయ్యారు. అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థి సాయి కృష్ణ బృందం ప్రదర్శించిన ఎస్ఎస్‌ప్రో వైర్‌లెస్ ఎలక్ట్రికల్ వెహికిల్ చార్జర్ ప్రాజెక్ట్ ద్వితీయ బహుమతిగా ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకరాచారి తెలిపారు. వీరిని కళాశాల బృందం అభినందించారు. అధ్యాపకులు రవీందర్, తోట రాజు తదితరులు ఉన్నారు.

పోలీసుల అదుపులో గుర్తు తెలియని వ్యక్తి

వీర్నపల్లి: మండలంలోని మద్దిమల్ల తండాలో గురువారం రాత్రి నలుగురు అనుమానాస్పదంగా కనిపించడంతో గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. హెడ్ కానిస్టేబుల్ సత్తయ్య, సిబ్బంది తండాకు వెళ్లగా ముగ్గురు పరారుకాగా ఒక్కరిని పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారిస్తున్నారు.





నేస్తమా.. మళ్లీ కలుద్దాం

ఏడాదిపాటు కలిసి చదువుకున్న స్నేహితులను వీడలేక..వీడిపోయారు ఇంటర్మీడియెట్ ఫస్టియర్ విద్యార్థులు. ఫస్టియర్ పరీక్షలు బుధవారం ముగియడంతో సంతోషంతో విద్యార్థులు ఇంటిబాట పట్టారు. రెండు నెలలు సెలవులు రావడంతో హాస్టళ్లలో ఉండి చదువుకుంటున్న విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి ఇంటిబాట పట్టారు. విద్యార్థులు, సాధారణ ప్రయాణికులతో సిరిసిల్లలోని పాతబస్టాండ్ రద్దీగా మారింది.

– సాక్షి ఫొటోగ్రాఫర్, రాజన్నసిరిసిల్ల



రైతుల ఆర్థిక అభ్యున్నతికి కృషి



మాట్లాడుతున్న నాఫ్కాబ్ చైర్మన్ రవీందర్‌రావు

గంభీరావుపేట: సంఘ సభ్యుల, రైతుల ఆర్థిక అభ్యున్నతికి కృషి చేస్తున్నామని నాఫ్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు అన్నారు. గంభీరావుపేట సింగిల్‌విండో మహాజన సభ బుధవారం ఆయన అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రవీందర్ రావు మాట్లాడుతూ.. సహకార సంఘాల ద్వారా రైతులకు ఎరువులు, విత్తనాలు అందించడమే కాకుండా వ్యాపార, వాణిజ్య, విద్యా రుణాలను అందిస్తున్నామన్నారు. సమావేశంలో సెస్ మండల డైరెక్టర్ నారాయణరావు, సింగిల్‌విండో వైస్ చైర్మన్ రామానుజాగౌడ్, కొత్తపల్లి సింగిల్‌విండో చైర్మన్ భూపతి సురేందర్, డైరెక్టర్లు కృష్ణారెడ్డి, రాజవీర్, దేవారెడ్డి, మురళి, రాజిరెడ్డి, అంజిరెడ్డి, నాయకులు లక్ష్మణ్, హన్మంతరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

బోయినపల్లి: మండలంలోని విలాసాగర్ హైస్కూల్‌లో పది విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. హెచ్ఎం బొలగం శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



వీర్నపల్లి: నృత్యం చేస్తున్న విద్యార్థినులు

వీర్నపల్లి: పదో తరగతి విద్యార్థులు పరీక్షల్లో భయం వీడాలని గర్జనపల్లి పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ రాకేశ్ గౌడ్ అన్నారు. బుధవారం పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంగల శ్రీనివాస్, గజన్, తిరుపతి జాదవ్, కావేరి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ లాస్య, ఉపాధ్యాయురాలు ఉమారాణి, ప్రేమ్‌సాగర్, బలరాం నాయక్, మంజుల, శ్రీనివాస్, కవిత, రవి నాయక్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: మండలంలోని దమ్మన్నపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ ప్రధానోపాధ్యాయుడు వేంకటేశ్వర్‌రావు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జమిలి ఎన్నికలతో మేలు



వేములవాడ: ఒకే దేశం.. ఒకే ఓటింగ్‌తో ఖర్చులు తగ్గి అధికారులపై ఒత్తిడి తగ్గుతుందని, దేశ ఆర్థిక పరిస్థితి మెరుగుపడేందుకు దోహదమని బీజేపీ వక్తలు గరిపెల్లి ప్రభాకర్, ప్రతాప రామకృష్ణ, రాపెల్లి శ్రీధర్ అన్నారు. పట్టణంలోని భీమేశ్వర గార్డెన్‌లో బుధవారం జరిగిన వర్క్‌షాప్‌లో వారు మాట్లాడారు. సమావేశంలో మార్త సత్తయ్య, బండ మల్లేశం, గోపు బాలరాజు, వివేక్‌రెడ్డి, శ్రీనివాస్, మనోజ్, యశ్వంత్, సాయి, శ్రీనివాస్, అన్ని బూత్‌ల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బైక్‌ర్యాలీ

వేములవాడ: అసెంబ్లీలో బీసీ బిల్లుకు ఆమోదం తెలపడంతో వేములవాడలో బీసీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. తిప్పాపూర్ బస్టాండ్ నుంచి పాపన్నచౌక్ వరకు ర్యాలీ కొనసాగింది.

వ్యక్తిపై కేసు

ఇల్లంతకుంట: మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణపై సామాజిక మాధ్యమంలో అసభ్యకరమైన పోస్టులు పెట్టిన వ్యక్తిపై బుధవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై కే శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. పెద్ద లింగాపూర్‌కు చెందిన కమటం శ్రీధర్ ఎమ్మెల్యేపై వాట్సాప్‌లో అసభ్యకర పోస్ట్ పెట్టాడని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు.

ఎల్‌వోసీ అందజేత

ఇల్లంతకుంట: పెద్దలింగాపూర్‌లో అనారోగ్యంతో బాధపడుతున్న కీర్తి రాజుకు రూ.2లక్షల 50 వేల విలువైన ఎల్‌వోసీని బుధవారం కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో అందజేశారు. ఇక్కడ కాంగ్రెస్ నాయకుడు కేతిరెడ్డి నవీన్ రెడ్డి, గుడిసె ఐలయ్య యాదవ్, తదితరులున్నారు.

కాలువల పనులు పూర్తిచేయాలి



వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

కోనరావుపేట: మండలంలోని మల్కపేట రిజర్వాయర్ నుంచి చెరువుల్లో నీరు నింపేందుకు కాలువల పనులు త్వరగా పూర్తి చేయాలని కోరుతూ బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో డెప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బీజేపీ మండలశాఖ అధ్యక్షుడు మిర్యాల్‌కార్ బాలాజీ మాట్లాడారు. కాలువల పనులు పూర్తికాకపోవడంతో రైతులకు సాగునీరు అందడంలేదన్నారు. కాలువల పనులు త్వరితగతిన పూర్తి చేయించి గ్రామాల్లోని చెరువులు నింపాలని కోరారు. బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బైరగోని సురేశ్ గౌడ్, జిల్లా కార్యదర్శి జింక వెంకటి, మాజీ మండల అధ్యక్షుడు గొట్టె రామచంద్రం, నాయకులు చింతల పరుశురాం, చర్లపల్లి వామన్, వెంకటేశం, బొల్లారం తిరుపతి, జితేందర్ రెడ్డి, నాగరాజు, బోయిని నర్సయ్య, తదితరులున్నారు.

బహుమతులు ప్రదానం



బోయినపల్లి: మండలంలోని నర్సింగాపూర్ హైస్కూల్ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం స్పోర్ట్స్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఎంఈవో శ్రవణ్‌కుమార్, హెచ్ఎంలు బొలగం శ్రీనివాస్, జీ.వెంకటరెడ్డి, వీవీలు పద్మ, కల్యాణి, మాజీ సర్పంచు బొజ్జ లక్ష్మీరాజం తదితరులు ఉన్నారు.

ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేత



ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న గోవర్ధన్ గౌడ్

ఎల్లారెడ్డిపేట: జిల్లా ఎస్పీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన మహేష్ బి.గీతేను జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు చిదుగు గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో గౌడ సంఘం నాయకులు బుధవారం ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీకి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించారు. గీత కార్మికుల సమస్యలపై సహకరించాలని కోరారు. గౌడసంఘం నాయకులు పులి లక్ష్మీపతిగౌడ్, రమేష్ గౌడ్, బండి దేవదాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ కొండాపురం బాల్‌రెడ్డి తదితరులున్నారు.

యూడైస్ నమోదులో ప్రథమం

సిరిసిల్లఎడ్యుకేషన్: విద్యార్థుల వివరాలను నమోదు చేయడం సిరిసిల్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రథమ స్థానంలో ఉన్నట్లు పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్ తెలిపారు. స్కూల్‌లో 302 మంది ఉండగా అందరి వివరాలను యూడైస్, అపార్ పూర్తిచేసినట్లు వివరించారు. వివరాల నమోదులో కృషి చేసిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

పంటలకు సాగునీరందించాలి



వినతిపత్రం అందిస్తున్న నాయకులు

వీర్నపల్లి: ఎత్తిపోతల పథకం ద్వారా చేపట్టిన పైప్‌లైన్ పనులను పూర్తిచేసి రాయిని చెరువు, వెంకట్ రాయిని చెరువు, హన్మాజి చెరువులను నింపి పంటలకు సాగునీరందించాలని టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, బీఆర్ఎల్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు. మండలంలోని మద్దిమల్ల తండా, రాయిని చెరువు నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు గుగులోత్ సురేశ్, సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు రైతులతో పాదయాత్ర నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ జీసాస్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం తొమ్మిదో ప్యాకేజీ పనులను పట్టించుకోకపోవడంతో పంటలు ఎండుతున్నాయన్నారు. మల్కపేట రిజర్వాయర్ నుండి మద్దిమల్ల రాయిని చెరువు వరకు పైప్‌లైన్ పనులు పూర్తి చేయాలన్నారు. ఇక్కడ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజిరెడ్డి బీఆర్ఎస్ నాయకులు సంతోష్, రవి, మండల రైతులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత



సెల్‌ఫోన్ అప్పగిస్తున్న కొమ్ము రమేశ్

సిరిసిల్లకల్చరల్: పట్టణంలోని జ్యోతినగర్ పరిధిలో టీస్టాల్ నిర్వహిస్తున్న కొమ్ము రమేశ్ తన కుటుంబ సభ్యులతో కలిసి కరీంనగర్‌కు వెళ్లాడు. గంగాధర మండలం ఒద్యారం ప్రాంతంలో సెల్‌ఫోన్ దొరకడంతో కొత్తపల్లి మండలం కమాన్‌పూర్‌లో ఎక్సైజ్ కానిస్టేబుల్ సుమన్‌గౌడ్‌కు వివరాలు తెలపగా ఎలగందుల గ్రామానికి చెందిన బోనాల మొగిలిదిగా గుర్తించాడు. మొగిలికి సమాచారం ఇవ్వగా సిరిసిల్లకు వచ్చాడు. అనంతరం మొగిలికి సెల్‌ఫోన్‌ను కొమ్మురమేశ్ అప్పగించారు.

సీసీ రోడ్డుకు భూమిపూజ

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట మండలం సింగారం గ్రామంలో రూ.10లక్షలతో నిర్మించే సీసీరోడ్డుకు బుధవారం భూమిపూజ చేశారు. మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సాబేర బేగం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయన్నారు. మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ గుండాటి రామ్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ గౌస్, నాయకులు గంట బుచ్చగౌడ్, మిండేటి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గొల్లపల్లి మల్లేశం, దేవయ్య, గఫార్, హైమద్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

• విద్యారంగానికి అన్యాయం

గంభీరావుపేట: రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గుండెల్లి కల్యాణ్‌కుమార్ అన్నారు. విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించడం సరికాదన్నారు. 30శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అప్పుడే విద్యా సంస్థలు బాగుపడుతాయన్నారు. రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని కేటాయించాలన్నారు.

• కారు బోల్తా.. పలువురికి గాయాలు

ముస్తాబాద్: మండలంలోని బందనకల్ శివారులో కారు బోల్తాపడిన ఘటనలో ముగ్గురికి గాయాలయ్యాయి. ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లికి చెందిన నవీన్‌గౌడ్ హైదరాబాద్ నుంచి స్వగ్రామానికి వెళ్తుండగా, కారు అదుపుతప్పి పడిపోయింది. ఈ ఘటనలో నవీన్‌తోపాటు మరో ఇద్దరికి గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం క్షతగాత్రులను ముస్తాబాద్‌లోని ఓప్రైవేట్‌ఆసుపత్రికి తరలించారు.

• లిఖితకు అభినందన

ఇల్లంతకుంట : మండలంలోని వల్లంపట్ల గ్రామానికి చెందిన దొడ్ల లిఖిత గేట్ పరీక్షలో ఆలిండియా లెవెల్ లో 70వ ర్యాంకు సాధించింది. ప్రస్తుతం డీఆర్‌డీవోలో సీనియర్ టెక్నికల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తుంది. పలువురు ఆమెను అభినందించారు. లిఖిత తండ్రి దేవయ్య వ్యవసాయం చేస్తుండగా తల్లి అంగన్వాడీ టీచర్‌గా పనిచేస్తోంది. దేవయ్య ముగ్గురు కూతుళ్లు ప్రభుత్వ ఉద్యోగం సాధించారు.



ముస్తాబాద్: ముస్తాబాద్ మండల కేంద్రంలోని కేంద్ర కార్మికశాఖ నిర్వహిస్తున్న వైద్యశాల అద్దె భవనంలో కొనసాగుతోంది. సరైన వసతులు, సిబ్బంది లేకపోవడంతో వైద్య సేవలు అందడం లేదని బీడీ కార్మికులు వాపోతున్నారు. శాశ్వత భవనం నిర్మించి, అన్ని వసతులు కల్పించాలని మండలంలోని బీడీ కార్మికులు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : డాక్టర్ విక్రమ్, వైద్యాధికారి, సెల్‌నెంబర్:9597636640.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

ఎమ్మార్పీఎస్ నాయకుల సంబరాలు



చందుర్తిలో సంబరాల్లో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు



ముస్తాబాద్‌లో..

చందుర్తి: ఎస్సీ వర్గీకరణపై ప్రభుత్వం ప్రకటన చేయడాన్ని హర్షిస్తూ మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బుధవారం సంబరాలు నిర్వహించారు. మందకృష్ణ మాదిగ చిత్రపటానికి వారు క్షీరాభిషేకం చేశారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తర్రె శంకరయ్య, ప్రధాన కార్యదర్శి లింగంపల్లి బాబు, నాయకులు దుమ్ము అంజయ్య, కొమ్ము రమేష్, బింగిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకుడు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి బుధవారం క్షీరాభిషేకం చేశారు. 30 ఏళ్లుగా మందకృష్ణ ఎస్సీవర్గీకరణ కోసం చేసిన పోరాటం ఫలించిందన్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్మెట రాజు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి, కొమ్ము బాలయ్య, పెద్దిరాజు శ్రీనివాస్, సుంచు మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సంబరాలు జరిపారు. మందకృష్ణమాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఇక్కడ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఖానాపురం లక్ష్మణ్, నాయకులు బక్కి నర్సయ్య, ముక్క దేవయ్య, సాకలి దేవయ్య, టీ. నర్సయ్య, కనకరాజు, తిరుపతి, లక్ష్మణ్, ముక్కశంకర్ తదితరులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గద్దరాసి భగవంతం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు బుధవారం క్షీరాభిషేకం అనంతరం పటాకులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. దళిత నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

గురుకులంలో వసతులు కల్పించాలి

సిరిసిల్లటౌన్: రెండ్రోజుల క్రితం చిన్న బోనాల లోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్(గురుకుల)లో ఐదో తరగతి చదువుతున్న సువర్ణపై కుక్క దాడిచేయడంతో బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ స్పందించారు. ఆస్పత్రిలో బాలికను పరామర్శించారు. గురుకుల పాఠశాలకులో సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో సరైన సౌకర్యాలు కల్పించాలన్నారు. వాష్ రూమ్స్ నిర్మించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యక్షురాలు పండగ మాధవి, పట్టణ అధ్యక్షురాలు వేముల వైశాలి, తదితరులున్నారు

కాంగ్రెస్ నాయకులు

సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల విద్యార్థిని గొట్టిముక్కల సువర్ణ పిచ్చికుక్క దాడిలో గాయపడగా బుధవారం కాంగ్రెస్ నేతలు జిల్లాసుపత్రిలో పరామర్శించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్, ఆకునూరి బాలరాజు, గడ్డం నర్సయ్య, నీలి రవీందర్ తదితరులున్నారు.

కాంగ్రెస్ నాయకుల బైక్ ర్యాలీ




ర్యాలీ తీస్తున్న కాంగ్రెస్ నాయకులు

కోనరావుపేట: మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో బుధవారం బైక్‌ర్యాలీ నిర్వహించారు. బీసీలకు చట్ట సభల్లో 42శాతం రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీ ఆమోదం తెలిపినందుకు, నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ బైక్ ర్యాలీ నిర్వహించారు. గాంధీ, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ ఎల్లయ్య, డైరెక్టర్లు అజీమ్ పాషా, నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, భూషణం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్, మాజీ ఎంపీటీసీలు నర్సింహచారి, నాయకులు పల్లె రవీందర్ రెడ్డి, ఎక్కల్దేవి శ్రీనివాస్, దేవరాజ్, దూర్ల నారాయణ, రాస రవి, సదానందం, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు

వీర్నపల్లి: గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో వాజిద్ అన్నారు. బుధవారం భూక్యాతండా, రాశిగుట్ట తండా జవహర్‌లాల్ నాయక్ తండాలో మిషన్ భగీరథ, తాగునీటి బోరు బావులను పరిశీలించారు. మండల పరిషత్ కార్యలయంలో ఏఈలు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈ అనిల్, గ్రిడ్ ఏఈ కార్తికేయ, కార్యదర్శులు తిరుపతి, ప్రవీణ్, రణధీర్, కారోబార్ శ్రీను వాస్, సిబ్బంది ఉన్నారు.

బాధ్యతల స్వీకరణ



ఎల్లారెడ్డిపేట: మండల తహసీల్దార్‌గా సుజాత బుధవారం బాధ్యతలు చేపట్టారు. వేములవాడ రూరల్ మండల తహసీల్దార్‌గా పని చేసి బదిలీపై వచ్చారు. నారాయణపూర్ ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

ధర్నాకు తరలిన కాంగ్రెస్ నాయకులు

ఇల్లంతకుంట: నియోజకవర్గ మండలాల్లోని కాంగ్రెస్ కార్యకర్తలు బెజ్జంకి అంబేడ్కర్ చౌరస్తా వద్ద బుధవారం తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి కాంగ్రెస్ మండల కార్యకర్తలు తరలివెళ్లారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బి.రాఘవరెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.